# పెట్టుబడిదార్లకు హెచ్చరిక!



**ఈ ఎక్స్ఛేంజ్ యొక్క ట్రేడింగ్ సిస్టంలో కాకుండా బయట సెక్యూరిటీలలో ట్రేడింగ్ చేసే వ్యక్తితో మీరు లావాదేవీలు జరుపుతున్నారా?**

గుర్తింపబడిన స్టాక్ఎక్స్ఛేంజ్‌ల, నిరూపించబడిన ట్రేడింగ్ సిస్టంలకు బయట షేర్లలో ట్రేడింగ్ ఏర్పాట్లు చేస్తూ వుంటారు **కొందరు అవినీతిపరులైన వ్యక్తులు.** వాళ్ళు చేసేదేమిటంటే, ఆన్-లైన్‌లో ఎన్ఎస్ఇ వంటి ప్రముఖ ఎక్స్ఛేంజ్‌ల నుండి షేర్ ధరలని, రెఫరెన్సు ధరలుగా తీసుకుంటారు మరియు అటువంటి ట్రేడ్‌లన్నిటికీ ఎకౌంట్లని ఇంకా వాటి సెటిల్‌మెంట్లనీ అనధికారంగా, చాలామట్టుకు రొక్కం రూపేణా తీసుకుని, వుంచుతారు. అనధికార క్యారీఫార్వర్డ్ మెకానిజమ్‌తో ఈ కార్యకలాపాలన్నీ జోడించబడతాయి.

ఎన్ఎస్ఇ వారి ఏ ట్రేడింగ్ సభ్యుడు కానీ లేదా వారి రిజిస్టర్ చేయబడిన ఏ సబ్-బ్రోకర్‌కానీ ఇటువంటి కార్యకలాపాలు జరుపుతూ వుంటే, వారు సదరు ఎన్ఎస్ఇ వారి రూల్సు, బైలాస్ మరియు నిబంధనలను అక్రమంగా ఉల్లంఘిస్తున్నారన్నమాట. అటువంటి వారిపట్ల ఎన్ఎస్ఇ వారు క్రమశిక్షణా చర్యని తీసుకుంటారు.



**ఇటువంటి చట్టవిరుద్ధమైన ట్రేడింగ్‌కి ప్రతికూలంగా మిమ్మల్ని మీరు ఎందుకు రక్షించుకోవాలి ?**

మార్కెట్లద్వారా పెట్టే మదుపులను పెట్టుబడిదారులు అనుసరించే మెకానిజమ్‌లను మేము (పద్ధతులు) మాకు సంబంధించినవి. ఎక్స్ఛేంజ్ ట్రేడింగ్ మెకానిజమ్‌లకు బయట జరిగే ట్రేడింగ్ ఏర్పాట్లలో పాలుపంచుకునే పెట్టుబడిదారులకు, డిస్ప్యూట్ రెజొల్యూషన్ (తగాదాల తీర్మానం) మరియు మధ్యవర్తి తీర్పుల సౌకర్యాలు లభించవు. అంతేకాదు, ఏదైనా తగదా జరిగితే, ఎన్ఎస్ఇ వారి పెట్టుబడిదార్ల రక్షణా నిధి ప్రయోజనమూ లభించదు.

## సరిగ్గా పెట్టుబడి పెట్టండి, భద్రంగా పెట్టుబడి పెట్టండి, ఇక మీ వాస్తవికతలను తెలుసుకోండి



- సెబీలో రిజిస్టర్ చేయబడిన బ్రోకరు ద్వారానో, వారి రిజిస్టర్ చేయబడిన సబ్ బ్రోకర్ల ద్వారానో మాత్రమే సెక్యూరిటీల కొనుగోళ్ళు లేదా అమ్మకాలు చెయ్యండి. వాళ్ళు ఎక్కణ్ణుంచైతే ట్రేడింగ్ సదుపాయాలు సమకూరుస్తున్నారో, అటువంటి ప్రతి చోటా తమ సెబీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌ని ప్రదర్శించాల్సి వుంటుంది.
- మెంబర్ కాన్స్టిట్యూవెంట్ అగ్రిమెంట్‌ని అమలు జరపండి మరియు దీని సంతకం పెట్టిన కాపీని మీ బ్రోకరునుంచి పొందండి.
- ట్రాన్సాక్షన్ పూర్తయిన ఒక పని రోజులోగా, పూర్తిగా పూరించి, సంతకం చేసిన, ఒక కాంట్రాక్ట్ నోట్‌ని, మీరు మీ బ్రోకరు వద్దనుండి పొందుతున్నారని నిర్ధారించుకోండి. ఎన్ఎస్ఇ వారి వెబ్ సైట్ www.nseindia.com/content/equities/eq_trdverify.htm పై, ట్రేడ్ వెరిఫికేషన్ ఫెసిలిటీద్వారా, మీరు ఎన్ఎస్ఇపై ఈ ట్రాన్సాక్షన్ యొక్క నిజాయితీని పరీక్షించుకోవచ్చు. ట్రేడ్ జరిగిన 5 పని రోజుల వరకు ఈ సమాచారం లభ్యమౌతుంది.



- సముచితమైన సెటిల్‌మెంట్‌కి ఉన్న ఎన్ఎస్ఇ వారి షెడ్యూల్డ్ (నిర్దేశించిన) పేఔట్ తేదీకి మరుసటి పని రోజులోగానే, మీరు మీ డబ్బు/ షేర్లు పొందుతున్నారని నిర్ధారించుకోండి.
- సెబీలో రిజిస్టర్ చేయబడిన బ్రోకరు ద్వారానో ద్వారా మాత్రమే మీ షేర్లను ఇవ్వడాలు/ పుచ్చుకోవడాలు చెయ్యాలి.
- మార్జిన్లు మరియు సెటిల్‌మెంట్ బాధ్యతలకు (ఆబ్లిగేషన్స్) చేసే అన్ని చెల్లింపులనీ ఇవ్వడం మరియు పుచ్చుకోవడాలు కేవలం ఎకౌంట్ పేయీ చెక్కు/ డిమాండ్ డ్రాఫ్ట్‌ల రూపంలో, మీ సెబీలో రిజిస్టర్ చేయబడిన బ్రోకరుకు ఇవ్వడం/ పుచ్చుకోవడం చెయ్యండి.

ఈ మార్గదర్శకాలు మీ ప్రయోజనానికై ఇవ్వబడ్డాయి. వాటిని పాటించండి.

**నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా**
"ఎక్స్ఛేంజ్ ప్లాజా" బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూ), ముంబయి 400 051
టెలి: 022-2659 8100- 8114, ఫ్యాక్స్: 022-2659 8120. ఈ-మెయిల్: cc_nse@nse.co.in
దయచేసి మా వెబ్‌సైట్ www.nseindia.com ని సందర్శించండి. ఎన్ఎస్ఇ వారి ద్వారా జనహితంకోరి జారీ చేయబడింది.

A B and U - ia